- ఎల్లుండి నుంచి పెరగనున్న చెప్పుల ధరలు!
- కేంద్రం అప్పులు రూ.185 లక్షల కోట్లు
- ఒకే గ్రామం నుంచి 20 వేల మంది జవాన్లు!
- యుద్ధం అంచున ఇజ్రాయెల్-హెజ్బొల్లా!
- ఆగస్టు 14 నుంచి నీట్ యూజీ కౌన్సెలింగ్

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 30.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 55 ‖ వెల (Price) రూ.6.50 | దశమి

మంగళవారం, సూర్యోదయం: 5-55, సూర్యాస్తమయం: 6-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: దశమి సాయంత్రం 4-45 వరకు. నక్షత్రం: కృత్తిక ఉదయం 10-22 వరకు, తదుపరి రోహిణి. వర్జ్యం: రాత్రి 2-17 నుంచి రాత్రి 3-52 వరకు. రాహుకాలం: సాయంత్రం 3-35 నుంచి సాయంత్రం 5-12 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-22 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-15 నుంచి రాత్రి 12-00 వరకు. అమృతకాలం: ఉదయం 8-02 నుంచి ఉదయం 9-36 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# అబద్ధంపై హై వోల్టేజ్ యుద్ధం



## కరెంటుపై సర్కార్ కట్టు కథలు



## కంటెంట్‌తో బీఆర్ఎస్ కౌంటర్

### విద్యుత్తుపై కుట్రలను చిత్తు చేస్తూ అసెంబ్లీలో జగదీశ్‌రెడ్డి పవర్‌ఫుల్ ప్రసంగం

- అదానీకి తెలంగాణ పవర్ ప్రాజెక్టులను కట్టబెట్టేందుకు కుట్ర
- అందుకే ప్రభుత్వరంగ బీహెచ్ఈఎల్‌పై కాంగ్రెస్ నిందలు
- మేం ఇవ్వాలనుకుంటే అప్పుడే ప్రైవేటుకు ఇచ్చేవాళ్లం కదా?
- మేం హరిశ్చంద్రులం.. మీలా సంచులు మోసే చంద్రులం కాదు
- రేవంత్‌కు పదే పదే చర్లపల్లి జైలు ఎందుకు గుర్తుకొస్తున్నదో!
- మా నాయకుడు కేసీఆర్ గోటికి కూడా మీరు సరిపోరు
- నాపై కేసులు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేస్తా
- లేకపోతే సీఎం రేవంత్, కోమటిరెడ్డి రాజీనామాకు సిద్ధమా?
- విద్యుత్తుపై చర్చలో నిప్పులు చెరిగిన మాజీ మంత్రి జగదీశ్

హైవోల్టేజ్ పవర్‌హౌస్‌లో వేలుపెడితే ఏమైతది? అసెంబ్లీలో ఈ రోజు కాంగ్రెస్‌కు అదే జరిగింది. లేని తప్పును ఎత్తి చూపడానికి ప్రయత్నంచేస్తే తానే దోషిగా నిలబడాల్సి వచ్చింది. ప్రభుత్వం పరువును కాపాడడానికి ముఖ్యమంత్రి ఆదర బాదరాగా పరిగెత్తుకొచ్చి ఆవేశపూరితంగా మాట్లాడాల్సి వచ్చింది. వ్యక్తిగత ఆరోపణలతో, అసంబద్ధ విషయాలతో, సబ్‌జ్యుడీషియల్ అంశాలతో సీఎం మాట్లాడితే.. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మాత్రం 'పాయింట్ టు పాయింట్' సమాధానమిచ్చారు. 'తెలంగాణ-కరెంట్- కేసీఆర్' అనే అంశానికే కట్టుబడి ఎక్కడా పక్కదారిపట్టకుండా.. తీగలో కరెంటు దూసుకెళ్లినట్టు కంటెంట్‌తో ఆయన ప్రసంగం సూటిగా, ధాటిగా సాగింది. › 2

తెలంగాణ గురించి మాట్లాడే విషయంలో సభలో లేనని నన్ను అంటున్నరు. మీ గురువుగారు పేల్చిన తుపాకీ గుండ్లకు బలైన అమరవీరులతో ఉన్న. వాళ్లతో తిరుగుతున్న. కానీ మీరు సంచులు మోసే సమయంలో మాత్రం నేను ఇక్కడే ఈ సభలోనే ఉన్న.

> ముఖ్యమంత్రి ఎందుకు పదే పదే భుజాలు తడుముకుంటున్నడు? ఎస్.. మా నాయకుడు కేసీఆర్ హరిశ్చంద్రుడే. మీలాగా సంచులు మోసే చంద్రుడు కాదు. సంచులు మోసి జైలుకు పోయింది నువ్వు.

నేను సబ్జెక్ట్ వరకే మాట్లాడుతున్న. సీఎం వచ్చినంకనే సభ డీవియేట్ అయ్యింది. కావాలంటే రికార్డులు చూడండి. మీరు మాట్లాడితే సబ్‌జ్యుడీస్‌కాదు. నేను జవాబిస్తే సబ్‌జ్యుడీసా? - అసెంబ్లీలో జగదీశ్‌రెడ్డి

## మీటర్లపై ఎవరిది మోసం?

- ఉదయ్ స్కీం, ఎఫ్ఆర్‌బీఎంకు సీఎం లంకె.. రెండింటినీ, ఒకటిగా చూపుతూ ఏమార్చే యత్నం › 2
- వ్యవసాయేతరానికే మీటర్లని పేర్కొన్న 'ఉదయ్'.. అందుకే, సంతకం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం
- ఎఫ్ఆర్‌బీఎం రూల్స్‌తో అన్నదాతలకు తీరని నష్టం.. నిబంధనలను వ్యతిరేకించిన కేసీఆర్ సర్కార్
- ఈ నిజాలు దాస్తూ.. అప్పటి సర్కారును బద్నాం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ అబద్ధాల ప్రచారం
- రైతు ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోకుండా ఎఫ్ఆర్‌బీఎంలో చేరిన కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాలు



## 24 గంటల విద్యుత్తుకు ఆద్యుడు చంద్రబాబు

### జైపాల్‌రెడ్డి కృషి.. సోనియా దయతోనే తెలంగాణకు విద్యుత్తు వెలుగులు: రేవంత్

హైదరాబాద్, జూలై 29 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబుతో అనుబంధాన్ని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి బయటపెట్టుకున్నారు. 24 గంటల విద్యుత్తుకు ఆద్యుడు చంద్రబాబునాయుడేనని స్టేట్‌మెంట్ ఇచ్చేశారు. ఆ తర్వాతే వైఎస్ఆర్ దానిని అమలు చేశారని చెప్పారు. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఒక్కసారిగా అవాక్కయ్యారు. విద్యుత్తు రంగంపై సోమవారం జరిగిన చర్చలో సీఎం మాట్లాడుతూ 'వాళ్లేదో (బీఆర్ఎస్) తెలంగాణకు విద్యుత్తు వెలుగులు తెచ్చినట్టు చెప్తున్నారు. తెలంగాణ ధగధగా మెరిసిపోతున్నట్టు ఎంతకాలం ఊదరగొడతారు? తెలంగాణకు, హైదరాబాద్‌కు పెట్టుబడులు తీసుకురావాలని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 24 గంటల విద్యుత్తు ఇవ్వాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. దాన్ని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విస్తరించారు. ఐటీ కంపెనీలు, హైదరాబాద్‌కు విద్యుత్తు కోతలు లేకుండా తీసుకున్న నిర్ణయాల వల్ల అన్ని ఇండస్ట్రీలు ఈ నగరానికి వచ్చాయి. ఇప్పుడు తెలంగాణకు వస్తున్న › 3వ పేజీలో

### 2 లోగా మల్లన్నసాగర్, కొండపోచమ్మలకు నీళ్లివ్వకుంటే

# రహదారుల దిగ్బంధం

కూడవెల్లి, హల్దీవాగుకు ఒక్కో టీఎంసీ విడుదల చేయకపోతే రైతులతో ముట్టడి బీఆర్ఎస్ నేత వంటేరు హెచ్చరిక



సిద్దిపేట జిల్లా మల్లన్నసాగర్ రిజర్వాయర్ కింద ముదిరిన నారుమళ్లు. కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వాయర్లు నింపక పోవడంతో నీళ్లులేక రైతులు నాట్లు వేయలేదు. దీంతో మడిలోనే ముదిరిపోయిన వరి నారు.

## అడుగంటిన భూగర్భ జలాలు

## సగం కూడా పూర్తికాని వరినాట్లు

సిద్దిపేట, జూలై 29(నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ గజ్వేల్: మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ ద్వారా ఒక్కో టీఎంసీ చొప్పున కూడవెల్లి, హల్దీవాగుల్లోకి సాగునీటిని విడుదలచేయాలని, లేని పక్షంలో వచ్చే నెల 2న రాజీవ్, జాతీయ రహదారులను వేలాది రైతులతో కలిసి దిగ్బంధిస్తామని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం ఆయన సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగునీళ్లను వదిలి రైతులకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో గజ్వేల్, దుబ్బాక, మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, ఆలేరు నియోజకవర్గలకు చెందిన వేలాది రైతులతో కలిసి రాజీవ్, జాతీయ రహదారులను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఎంతోమంది రైతుల త్యాగాల ఫలితంగా మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌ను నిర్మించుకున్నమని వాటి ఫలాలు › 5వ పేజీలో

# లక్షన్నర మాఫీ 7 లక్షల మందికే!

### రెండో దశ రుణమాఫీలోనూ భారీగా కోతలు.. అర్హుల సంఖ్య తగ్గడంపై అనుమానాలు

- 6500 కోట్ల కేటాయింపుతో సందేహాలు
- ఎంపిక ప్రక్రియపై తలెత్తుతున్న ప్రశ్నలు
- 2 దశల్లో 18.42 లక్షల మందికే లబ్ధి!
- నేడు రెండోవిడత రుణమాఫీకి ఏర్పాట్లు
- సోమవారం రాత్రి వరకూ జాబితా విడుదల చేయని కాంగ్రెస్ సర్కార్
- మాఫీపై ఆందోళనలో అన్నదాతలు



హైదరాబాద్, జూలై 29(నమస్తే తెలంగాణ) : రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నదానికి, క్షేత్రస్థాయిలో అమలవుతున్నదానికి పొంతన లేకుండా పోతున్నది. తొలివిడతకు మించి రెండో విడత రుణమాఫీలో కోతలు పెడుతున్నట్టు తెలుస్తున్నది. అర్హుల సంఖ్యను భారీగా తగ్గించినట్టు స్పష్టమవుతున్నది. లక్షన్నర వరకు రుణాలు మొత్తం రూ.6500 కోట్లు మాఫీ చేస్తుండగా ఈ మేరకు కేవలం 7లక్షల మందికే వర్తించనున్నది. రెండో దశ ఇంత తక్కువ మంది అర్హులు ఉండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు అర్హులను ఏ ప్రాతిపదికన ఎంపికచేస్తున్నారనేదానిపై గందరగోళం నెలకొన్నది. రెండో విడతలో భాగంగా ప్రభుత్వం మంగళవారం లక్షన్నర వరకు రుణాలను మాఫీ చేయనున్నది. అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రెండు విడతల్లో కలిపి 18 లక్షల మంది రైతులకే రుణమాఫీ › 6వ పేజీలో

## మాఫీ కాలేదు.. న్యాయం చేయండి

ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు నిజామాబాద్ రైతు ఫిర్యాదు › 6

90 వేల లోన్ తీసుకున్నా రుణమాఫీ వర్తించలేదని ఆవేదన



## అప్పులు భారమై రైతు ఆత్మహత్య › 6

రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఘటన

## పోలీసుల జులుం ఏంది?

- రాత్రి 11 తర్వాత నేనే రోడ్లపైకి వస్తా
- యువకులను ఎట్ల కొడ్తరో చూస్తా!
- ఫ్రెండ్లీ పోలీసులు కాదని చెప్పుకొనే స్థాయికెళ్లారు
- రాష్ట్రంలో లాఅండ్ ఆర్డర్ పూర్తిగా గాడితప్పింది
- సర్కారుపై అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసీ నిప్పులు
- ప్రతి ఠాణాకు మామూళ్లు వెళ్తున్నాయని ఆరోపణలు › 10





NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹ 62 | Ex Farm Live Bird kg 94 | Dressed with Skin kg 168 |
| | Retail Live Bird kg 116 | Skin Less kg 191 |

Conditions Apply.

Issued in the interest of consumers


# సీఎంపై సభాహక్కుల నోటీసులిస్తం



- రేవంత్ సభను తప్పుదోవ పట్టిస్తున్నరు
- పదవులను విసిరికొట్టిన చరిత్ర మాది
- పదవుల కోసం పెదవులు మూసుకున్నది వారు
- రేవంత్ ఉద్యమంలో ఎక్కడ పాల్గొన్నారు?
- బీఆర్ఎస్ పని ఎప్పటికీ అయిపోదు
- ఎల్ఆర్ఎస్‌పై ఇచ్చిన మాట నిలబెట్టుకోండి
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో హరీశ్‌రావు

హైదరాబాద్, జూలై 29 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిన మరుక్షణమే సీఎం రేవంత్‌రెడ్డి తనకుండే అధికారాన్ని ఉపయోగించి సభను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఒక అంశంపై చర్చ జరుగుతుంటే ఆ అంశానికి సంబంధంలేని అంశాన్ని తీసుకొచ్చి ఏదో ఒక కాగితం పట్టుకొని చదువుతూ సభను తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో కలిసి మీడియాతో ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చర్చల సందర్భంగా సీఎం › 3వ పేజీలో

## సోం డిస్టిలరీ నుంచి కాంగ్రెస్‌కు 1.8 కోట్లు

- ఆ కంపెనీ కల్తీ బీర్లు తాగి చాలామంది మరణించారు › 3
- మధ్యప్రదేశ్ మాజీ సీఎం నుంచి ఇక్కడి సీఎంకు డైరెక్షన్
- ఆర్టీసీలో 'చలో మొబిలిటీ'కి ఆఫ్‌లైన్ టెండర్ ఎలా ఇచ్చారు?
- ఈ రెండు కంపెనీలపై హౌజ్ కమిటీతో విచారణ చేయాలి
- అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్

## రాజ్యమేలుతున్న అశాంతి-అభద్రత

హత్యలు, గ్యాంగ్‌రేప్‌లు ఆందోళన కలిగిస్తున్నయ్

అసెంబ్లీలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్, జూలై 29 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్లే గ్యాంగ్ రేప్‌లు, హత్యలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ 'తెలంగాణ పోలీసులకు దేశంలో ప్రత్యేక గుర్తింపు ఉంది. దేశంలో నంబర్ 1 పోలీసులు ఎవరంటే తెలంగాణ అంటారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే పోలీస్ వ్యవస్థ పటిష్ఠంగా ఉండాలని నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ భావించారు. పోలీసులపై ఒత్తిడి ఉండొద్దన్న ఉద్దేశంతో 7 పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేశారు. పోలీస్ సబ్ డివిజన్లను 139 నుంచి 164కి పెంచారు. పోలీస్ స్టేషన్ల సంఖ్య పెంచారు. 5వేల వాహనాల నుంచి 15వేల వాహనాలను అందుబాటులో ఉంచాం. ఫోన్ చేయగానే బాధితులకు అండగా నిలిచేలా వ్యవస్థను తీర్చిదిద్దాం. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ దేశంలోనే తొలిసారిగా షీ టీంలతో భరోసా కల్పించాం. ప్రతి స్టేషన్‌కు నిధులు కేటాయించాం. హోంగార్డుల వేతనాలు పెంచాం. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన › 3వ పేజీలో



## మోదీ, రేవంత్ ఫోన్ చేశాకే తెలిసింది!

తెలంగాణ గవర్నర్‌గా నియమితులు కావడంపై జిష్ణుదేవ్ వర్మ ఆశ్చర్యం › 5

31న ప్రమాణ స్వీకారం చేస్తానని వెల్లడి

## నరకంలో జీవిస్తున్నం!

- ఢిల్లీలోని కోచింగ్ సెంటర్ల ఏరియాల్లో దుర్భరంగా మౌలిక సదుపాయాలు
- ఆరోగ్యకర జీవితంతో చదువుకొనే మా ప్రాథమిక హక్కును కాపాడండి
- సీజేఐకి ఓ సివిల్స్ అభ్యర్థి లేఖ › 7
- రావూస్ ఘటనతో అధికారుల్లో కదలిక 20 కోచింగ్ సెంటర్లకు తాళం

## ట్రిపుల్ టెస్ట్ మస్ట్

### పూర్తయితేనే బీసీలకు 'స్థానిక' రిజర్వేషన్లు

అదీ 50 శాతం కోటా మించకూడదు!

- బీసీ కమిషన్ నివేదిక ఆధారంగానే నిర్ధారణ
- 'సుప్రీం' మార్గదర్శకాలను పాటించకుంటే ఎస్సీ, ఎస్టీ మినహా అన్ని కోటాలు గల్లంతే!
- గుజరాత్, ఎంపీ, యూపీ ఉదంతాలే నిదర్శనం
- వాటిని మరిచి రేవంత్ సర్కారు ఉరుకులు
- రిజర్వేషన్లను ఎత్తివేయడమే కాంగ్రెస్ లక్ష్యమా?



› 5

### సుప్రీంకోర్టు ట్రిపుల్ టెస్ట్ మార్గదర్శకాలు ఇవీ..

- ప్రతి స్థానిక సంస్థలో ఓబీసీ రిజర్వేషన్ల అమలు, ఫలితాలపై అధ్యయనం చేసేందుకు పూర్తిస్థాయి రాజ్యాంగబద్ధమైన, డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి.
- ఏర్పాటైన డెడికేటెడ్ బీసీ కమిషనే జనాభా నిష్పత్తికి అనుగుణంగా బీసీ రిజర్వేషన్లను స్థిరీకరించాలి.
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లన్నీ కలిపి మొత్తం కోటా 50 శాతాన్ని మించకూడదు.